సాక్షి రంగారెడ్డి

శుక్రవారం । 10 । మే । 2024



బీజేపీకి గుణపాఠం తప్పదు

బీజేపీకి ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ సంఘం రాష్ట్ర కో–ఆర్డినేటర్ రఘునాయక్ అన్నారు. 2లో▸



మృత్యు కుహరంగా మారి!

ఈత సరదా ప్రాణాలను కబలిస్తోంది. లోతు అంచనా వేయలేక క్వారీలో పడి అమాయకులు బలై పోతున్నారు. 2లో▸

హాయ్.. హలో



సభలో మాట్లాడుతున్న రాహుల్ గాంధీ, చిత్రంలో చేవెళ్ల, మల్కాజిగిరి, భువనగిరి అభ్యర్థులు రంజిత్ రెడ్డి, సునీతా మహేందర్ రెడ్డి, చామల కిరణ్‌కుమార్ తదితరులు



ఖాళీగా దర్శనమిచ్చిన కుర్చీలు

సరూర్‌నగర్‌లో గురువారం రాత్రి నిర్వహించిన కాంగ్రెస్ జన జాతర సభకు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరై మాట్లాడారు. సభలో సీఎం రేవంత్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, చేవెళ్ల, మల్కాజిగిరి, భువనగిరి లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు రంజిత్ రెడ్డి, సునీతా మహేందర్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్, ఇతర నేతలు పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

నేడు షాద్‌నగర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి రాక



హెలిపాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ ప్రతాప్‌లింగం, నాయకులు

షాద్‌నగర్: లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం షాద్‌నగర్‌కు విచ్చేస్తున్నట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. సాయంత్రం 5గంటలకు రోడ్‌షో, పట్టణ చౌరస్తాలో కార్నర్ మీటింగ్‌లో పాల్గొంటారని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

హెలిపాడ్ స్థల పరిశీలన

సీఎం రేవంత్‌రెడ్డి తాండూరులో శుక్రవారం సాయంత్రం 4గంటలకు నిర్వహించే జన జాతర సభను ముగించుకొని అక్కడి నుంచి షాద్‌నగర్‌కు హెలికాప్టర్ ద్వారా చేరుకోనున్నారు. ఈ మేరకు హెలిపాడ్ కోసం పట్టణ శివారులోని రీగల్ ఫంక్షన్ హాల్ పక్కన ఉన్న స్థలాన్ని గురువారం పట్టణ సీఐ ప్రతాప్‌లింగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. హెలికాప్టర్ దిగిన తర్వాత సీఎం నేరుగా కారులో పట్టణంలో నిర్వహించే రోడ్‌షోలో పాల్గొంటారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి



చేరికల సందర్భంగా మాట్లాడుతున్న రంజిత్‌రెడ్డి

మొయినాబాద్‌రూరల్: దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్కేపల్లి సమీపంలోని రంజిత్‌రెడ్డి ఫామ్‌హౌస్‌లో గురువారం కల్లుగీత వృత్తిదారుల గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్ల శ్రీశైలంగౌడ్ బీఆర్‌ఎస్‌ను వీడి జిల్లా సభ్యులు 200 మందితో కలిసి రంజిత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్, బీజేపీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల విషయంలో చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. మరోసారి తనను గెలిపిస్తే చేవెళ్ల ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు షాబాద్ దర్శన్, పార్టీ మండల అధ్యక్షుడు మాణయ్య, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దు

పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి ఎంకే రాథోడ్



పోల్కంపల్లిలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న పౌరసరఫరాల శాఖ అధికారి ఎంకే రాథోడ్

ఇబ్రహీంపట్నం రూరల్: రైతులు పండించిన ధాన్యం దళారులకు అమ్మి మోసపోవొద్దని, కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి ఎంకే రాథోడ్ అన్నారు. మండలంలోని పోల్కంపల్లి, దండుమైలారంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా పౌరసరఫరాల శాఖ ధాన్యం సేకరిస్తోందని తెలిపారు. రైతులకు మద్దతు ధర కల్పించడం జరుగుతోందన్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 627 మంది రైతుల నుంచి 15 కేంద్రాల ద్వారా 3,322.040 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు వెల్లడించారు. రైతులు ఎలాంటి ఇబ్బంది పడకుండా చర్యలు చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో డీఎంఓ విజయలక్ష్మి, విజిలెన్స్ అధికారి హైదర్ అలా, సాంకేతిక సహాయకుడు జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

గీత దాటితే వాతే..

- లోక్‌సభ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు
- ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాల్సిందే..
- ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవు
- 48 గంటల ముందే బల్క్ ఎస్‌ఎంఎస్‌లు బంద్
- 'సాక్షి'తో చేవెళ్ల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక



సాక్షి, రంగారెడ్డిజిల్లా: 'లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు గడువు దగ్గర పడుతోంది. శనివారం సాయంత్రం ఆరు గంటలకు ప్రచారం ముగియనుంది. పోలింగ్‌కు 48 గంటల ముందు రాజకీయ అంశాలకు సంబంధించిన బల్క్ ఎస్‌ఎంఎస్‌లు పంపడం నిషేధం. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది' అని చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం ఆయన 'సాక్షి'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

ఇప్పటికే శిక్షణ ఇచ్చాం..

చేవెళ్ల లోక్‌సభ స్థానంలో మొత్తం 29,38,370 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 15,04,260 మంది పురుషులు, 14,33,830 మంది మహిళలు, 280 మంది థర్డ్ జెండర్లు ఉన్నారు. మొత్తం 43 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఏడు నియోజక వర్గాల పరిధిలో ఇప్పటికే 2,877 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశాం. ఎన్నికల విధుల కోసం 23 వేల మంది సిబ్బందికి ఇప్పటికే శిక్షణ ఇచ్చాం. 10,791 బ్యాలెట్ యూనిట్లు, 3,594 కంట్రోల్ యూనిట్లు, 4,025 వీవీ ప్యాట్ యంత్రాలు సిద్ధం చేశాం.

తనిఖీలు ముమ్మరం

ఓటర్లను ప్రభావితం చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాం. జిల్లా సరిహద్దుల్లోనే కాకుండా ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, తనిఖీలు నిర్వహిస్తున్నాం. ఎన్నికల తనిఖీల్లో భాగంగా ఈ నెల 6వ తేదీ వరకు రూ.41.81 కోట్లకుపైగా విలువ చేసే నగదు, మద్యం, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నాం.

సైలెన్స్ పీరియడ్‌లో అన్నీ బంద్

శనివారం సాయంత్రం ఆరు గంటల నుంచి సోమవారం సాయంత్రం 6 గంటల వరకు సైలెన్స్ పీరియడ్‌గా పిలుస్తారు. ఈ సమయంలో ర్యాలీలు, ఇంటింటి ప్రచారం, బల్క్ ఎస్‌ఎంఎస్‌లు పంపడం నిషేధం. నిబంధనలు ఉల్లఘించిన వారి విషయంలో కఠినంగా వ్యవహరిస్తాం. ఈ సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. మద్యం షాపులు కూడా బంద్ చేయాల్సిందే.

హోటళ్లు, లాడ్జీలు ఖాళీ చేయాలి

పోలింగ్ సమయంలో జిల్లాయేతర వ్యక్తులు ఎవరూ కూడా జిల్లాలో ఉండకూడదు. ఒకవేళ ఉన్నట్లు తేలితే చర్యలు తప్పవు. ఎఫ్‌ఎస్‌టీ, ఎఫ్‌ఎస్‌టీ, ఎస్‌ఎస్‌టీ, ఎంపీసీసీ, పోలీసు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి. కల్యాణ మండపాలు, హోటళ్లు, లాడ్జింగ్‌లు, తనిఖీ చేయాలి.

ఆ ప్రకటనలకు అనుమతి తప్పనిసరి

12,13 తేదీల్లో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ అనుమతి లేకుండా ప్రచార ప్రకటనలు ప్రచురించకూడదు.

నేడు డయల్ యువర్ డీఎం

షాద్‌నగర్‌రూరల్: ఆర్టీసీ ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ ఉష గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ప్రయాణికులు తమ సమస్యలను 99592 26287 నంబర్ ద్వారా విన్నవించి పరిష్కరించుకోవాలని సూచించారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

టార్గెట్ 'త్రీ'

ఒక సిట్టింగ్.. చేజారిన మరో రెండు స్థానాలు

- మెజార్టీ భారం ఇన్‌చార్జిలపైనే.. పనితీరుతోనే గుర్తింపు
- జాతీయ నేతల ప్రచారంతో జోష్.. మరోవైపు ఘర్ వాపసీ
- గ్రేటర్‌లో పరువు కోసం అధికార కాంగ్రెస్ పాట్లు

సాక్షి, సిటీబ్యూరో: గ్రేటర్ పరిధిలోని లోక్‌సభ స్థానాలు అధికార కాంగ్రెస్ పార్టీకి కీలకంగా మారాయి. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం చేజిక్కినప్పటికీ.. మహానగర పరిధిలోని సెగ్మెంట్లలో కనీస ప్రాధాన్యం దక్కకపోవడంతో.. పోయిన పరువును ఈ ఎన్నికలతోనైనా నిలబెట్టుకునేందుకు కాంగ్రెస్ విశ్వ ప్రయత్నం చేస్తోంది. ఒక సిట్టింగ్ స్థానంతో పాటు గతంలో చేజారిన రెండు లోక్‌సభ స్థానాలను ప్రతిష్టాత్మంగా తీసుకుంది. సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల లోక్‌సభ టికెట్ల కోసం తీవ్ర పోటీ ఉన్నప్పటికీ గెలుపు గుర్రాల పేరుతో పార్టీలో కొత్త వారిని చేర్చుకొని బరిలో దింపింది. మల్కాజిగిరిలో పట్నం సునీతా రెడ్డి, చేవెళ్లలో సిట్టింగ్ రంజిత్ రెడ్డి, సికింద్రాబాద్‌లో ఎమ్మెల్యే దానం నాగేందర్‌లను పోటీలో దింపినా.. ప్రత్యర్థుల నుంచి గట్టి పోటీ తప్పడం లేదు. అయినప్పటికీ.. వారి ఎత్తులకు పైఎత్తులతో విజయ బావుటా ఎగరవేసేందుకు కాంగ్రెస్ శక్తులూ ఒడ్డుతోంది. సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసేందుకు గతంలో పార్టీ వీడిన వారి ఘర్‌వాపసీ కోసం వ్యూహాత్మంగా ముందుకు సాగుతోంది. ఇప్పటికే పలువురిని పార్టీలో చేర్చుకోవడంతో పాటు అంతర్గత అసమ్మతి లేకుండా జాగ్రత్త పడుతూ ప్రచారంలో దూకుడు ప్రదర్శిస్తోంది.

మూడింటిలోనూ గట్టి పోటీయే..

మహా నగర పరిధిలోని సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్‌కు గట్టి పోటీ తప్పడం లేదు. మల్కాజిగిరి, చేవెళ్ల స్థానాల్లో బీజేపీ, సికింద్రాబాద్‌లో బీజేపీ, బీఆర్‌ఎస్ అభ్యర్థులు గట్టి పోటీ ఇస్తున్నారు. మల్కాజిగిరి సిట్టింగ్ స్థానమైనప్పటికీ.. బీజేపీ అభ్యర్థిగా ఈటల రాజేందర్ బరిలో దిగడంతో నువ్వా? నేనా? అనేవిధంగా పోరు తప్పడం లేదు. చేవెళ్ల లోక్‌స్థానంలో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి బలమైన ప్రత్యర్థిగా మారారు. కాంగ్రెస్ అభ్యర్థి సిట్టింగ్ ఎంపీ అయినప్పటికి పార్టీ మారడం, బీజేపీ అభ్యర్థిపై సానుభూతి దెబ్బతీసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక సికింద్రాబాద్‌లో దానం నాగేందర్‌కు బీజేపీ, బీఆర్‌ఎస్ అభ్యర్థుల నుంచి తీవ్ర పోటీ ఎదురవుతోంది. బీజేపీ నుంచి సిట్టింగ్ ఎంపీ కిషన్‌రెడ్డితో పాటు, బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మారావు కూ డా గట్టి పోటీదారులుగా తయారయ్యాయి. మూడు నియోజకవర్గాల పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో కనీస ప్రాతినిధ్యం లేకపోవడం కాంగ్రెస్‌కు ప్రతికూల అంశంగా తయారైంది.

సీఎం ప్రత్యేక దృష్టి

సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు లోక్ సభస్థానాలను సీరియస్‌గా తీసుకున్నారు. పార్టీ అధిష్టానం నియోజక వర్గాల వారీగా సమన్వయకర్తలు, అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఇన్‌చార్జిలను నియమించి రంగంలోకి దింపింది. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి మూడింటి గెలుపును తన భుజస్కంధాలపై వేసుకొని పర్యవేక్షణ చేస్తున్నారు. ఎన్నికల్లో వచ్చిన మెజార్టీని బట్టే నేతల పనితీరును గుర్తిస్తామని, నామినేటెడ్ పోస్టులు, వివిధ పనుల్లో ప్రాధాన్యం ఉంటుందని మెలిక పెట్టా రు. మరోవైపు అసెంబ్లీలవారీగా రోడ్‌షో, కా ర్నర్ మీటింగ్‌లు, పార్టీ జాతీయ నేతల ప్రచారాలతో పార్టీ శ్రేణులో జోష్ నింపే ప్రయత్నం కొనసాగిస్తున్నారు. మూడింటిలో సైతం గట్టి పోటీ ఎదురవుతుండటంతో కాంగ్రెస్ టార్గెట్ త్రీ వ్యూహం ఫలిస్తుందా? లేక పాత పరిస్థితి పునరావృతమవుతుందా? అనే చర్చ సాగుతోంది.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

మోదీ అంటేనే ప్రజలకు నమ్మకం

బీజేపీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

చేవెళ్ల: దేశంలో ప్రస్తుతం ప్రజలకు మోదీ అంటే ఒక నమ్మకమని, కాంగ్రెస్ పార్టీ అంటే మోసం చేస్తోందనే భావన ఏర్పాడిందని బీజేపీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద గురువారం ఆయన రాజస్థాన్ ఎంపీ నారాయణరావు పంచార్య, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నంతో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ కూటమి అధికారంలోకి రావడం అసాధ్యమన్నారు. ఆ కూటమిలో ప్రధాని అభ్యర్థి ఎవరనే విషయం కూడా తెలియకుండా ఉందన్నారు. ఓడిపోతామనే భయంతోనే బీజేపీపై విష ప్రచారం మొదలు పెట్టారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్న మాటలను ప్రజలు నమ్మరని అన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో మోసం చేశారని ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తేనే ప్రజలకు, దేశానికి మంచి జరుగుతుందన్నారు. అనంతరం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నర్సింహ, మధుసూదన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, పాండురంగారెడ్డి, రమణారెడ్డి, అనంత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శర్వలింగం, పరమేశ్వర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మోసంతో అధికారంలోకి వచ్చారు

మహబూబ్‌నగర్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి




మాట్లాడుతున్న మన్నె శ్రీనివాస్‌రెడ్డి

కొందుర్గు: అక్షింతలు ఇచ్చి.. గుడిని చూపించి మోసం చేస్తూ బీజేపీ ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తోందని మహబూబ్‌నగర్ లోక్‌సభ బీఆర్‌ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రాల్లో కార్నర్ మీటింగ్‌ల్లో మాట్లాడారు. నల్లధనం వెలికితీసి అందరి ఖాతాల్లో రూ.15 లక్షలు జమచేస్తామని బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు. కల్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్ష రూపాయలతోపాటు తులం బంగారం ఇస్తామని, మహిళలకు రూ.2,500, ఆసరా పింఛన్ రూ.4 వేలకు పెంచుతామని ప్రజలను నమ్మించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఇంతవరకు పేదలకు ఏ పథకాలూ అందడం లేదని ధ్వజమెత్తారు. దేశంలోనే ఎక్కడా లేని పథకాలు అందించి అందరి మన్ననలు అందుకున్న బీఆర్‌ఎస్‌కు ఓటువేసి గెలిపించాలని కోరారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, షాద్‌నగర్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి బాల్‌రాజ్, జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, ఇతర నాయకులు ఉన్నారు.

బీఆర్‌ఎస్ హయాంలోనే అభివృద్ధి

కేశంపేట: బీఆర్‌ఎస్ హయాంలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగుపెట్టిందని మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంతో పాటు కొత్తపేటలో కార్నర్ మీటింగ్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2014 కంటే ముందు గ్రామాల్లో రైతులు, మహిళల పరిస్థితి దారుణంగా ఉండేదని పేర్కొన్నారు. పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాలను ఆదుకున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్‌యాదవ్, ఎంపీపీ రవీందర్ యాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సుడిగాలిలా చుట్టేస్తూ..



సాక్షి, సిటీబ్యూరో: లోక్‌సభ ఎన్నికల ప్రచారం కీలక దశకు చేరుకుంది. ప్రధాన పార్టీల అగ్ర నేతలు సుడిగాలి పర్యటనలతో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లు పోటాపోటీగా నిర్వహిస్తోన్న ఎన్నికల ప్రచారం మరో రెండు రోజుల్లో ముగియనుంది. ఈసారి ఎన్నికల ప్రచారం కోసం హెలికాప్టర్ల వినియోగం కూడా బాగా పెరిగింది. వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఒకేరోజు నాలుగైదు చోట్ల సభలు, రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లు తదితర కార్యక్రమాల్లో పాల్గొనేందుకు హెలికాప్టర్లను విస్తృతంగా వినియోగిస్తున్నారు.

అగ్రనేతలు.. ముఖ్యమంత్రులు..

బీజేపీ ప్రచారంలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, అధ్యక్షుడు జేపీ నడ్డా, వివిధ రాష్ట్రాలకు చెందిన ఆ పార్టీ ముఖ్యమంత్రులు ఉధృతంగా ప్రచారం కొనసాగిస్తున్నారు. దీంతో సకాలంలో చేరుకొనేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఎస్– 76, డూపిన్ వంటి హెలికాప్టర్లను వినియోగిస్తుండగా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తదితరులు అగస్టా లాండ్ హెలికాప్టర్లను విరివిగా వినియోగిస్తున్నారు. మరోవైపు దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలు తమ ప్రచారానికి వీటిని ఎక్కువగా వినియోగిస్తుండడంతో అనూహ్యంగా డిమాండ్ పెరిగింది. దీంతో ఏవియేషన్ కంపెనీలు గతంలో కంటే చార్జీలను రెట్టింపు చేశాయి. ఎన్నికల ప్రచారం కోసం తెలంగాణలో ప్రధాన పార్టీలు 7 హెలికాప్టర్లను వినియోగిస్తున్నాయి.

భారీగా పెరిగిన చార్జీలు..

ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం చక్కర్లు కొడుతున్న హెలికాప్టర్లకు రెండు ఇంజిన్‌లు ఉన్నాయి. కొన్నింటిలో ఆరుగురు కూర్చొని ప్రయాణం చేసే సదుపాయం ఉండగా, మరికొన్నింటిలో 8 మంది ప్రయాణం చేసే అవకాశం ఉంది. దీంతో సీటింగ్ కెపాసిటీకి అనుగుణంగానే ఏవియేషన్ కంపెనీలు చార్జీలను విధిస్తున్నాయి. గంటకు రూ.6 లక్షల నుంచి రూ.6.5 లక్షల చొప్పున వసూలు చేస్తున్నాయి. 8 సీట్ల హెలికాప్టర్లకు మాత్రం గంటకు రూ.7 లక్షలకు పైగానే చార్జీలు విధిస్తున్నాయి. ప్రస్తుతం ఒక్కో పార్టీ రోజుకు కనీసం 4 గంటల చొప్పున హెలికాప్టర్లను వినియోగిస్తున్నట్లు అంచనా. దీంతో ఎన్నికల ప్రచారం కోసం వెచ్చిస్తున్న ఖర్చుల్లో హెలికాప్టర్ల కోసమే రోజుకు సుమారు రూ.25 లక్షలకు పైగా ఖర్చు చేస్తున్నట్లు సమాచారం. 'గత లోక్‌సభ ఎన్నికల సమయంలో గంటకు రూ.3 లక్షల నుంచి రూ.3.5 లక్షల చొప్పున చార్జీలు ఉండేవి. కానీ హెలికాప్టర్లకు డిమాండ్ పెరగడంతో ఏవియేషన్ కంపెనీలు సైతం చార్జీలను పెంచాయి' అని నగరానికి చెందిన పైలెట్ ఒకరు తెలిపారు. ప్రస్తుతం అగస్టా వెస్ట్‌లాండ్–139, 169 (లాంగర్), అగస్టా 109 (లైట్ వెయిట్), బెల్ 429 (గ్లోబల్ రేంజర్), సికోర్‌స్కై (ఎస్)–76, డూపిన్ తదితర హెలికాప్టర్లు వినియోగంలో ఉన్నాయి. ముంబై, బెంగళూరు, ఢిల్లీకి చెందిన ఏవియేషన్ కంపెనీలు హెలికాప్టర్లను అందజేస్తున్నాయి.

మరో రెండు రోజులే..

ఎన్నికల ప్రచారానికి మరో 48 గంటలే మిగిలింది. శనివారం సాయంత్రం వరకు గడువు ఉంది. ఆదివారం నుంచి మైకులు మూగబోనున్నాయి. ఆ మరుసటి రోజు సోమవారం బ్యాలెట్ బాక్స్‌లో ఓటర్లు తన తీర్పును నమోదు చేయనున్నారు. ఈ క్రమంలో మిగిలిన రెండు రోజుల పాటు ప్రచారాన్ని తుది దశకు తీసుకెళ్లేందుకు పార్టీలు పోటీ పడుతున్నాయి. వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు, నాయకులు మరిన్ని ఎక్కువ ప్రాంతాల్లో పర్యటించేందుకు పరుగులు తీస్తున్నారు. దీంతో ఈ రెండు రోజుల పాటు హెలికాప్టర్ల వినియోగం కూడా బాగా పెరిగే అవకాశం ఉన్నట్లు కాంగ్రెస్ నాయకుడు ఒకరు వెల్లడించారు. తక్కువ సమయంలో ఎక్కువ ప్రాంతాలకు చేరుకునేందుకు వీటి వినియోగం తప్పనిసరిగా మారింది. దీంతో అదనపు హెలికాప్టర్లను కూడా ఏర్పాటు చేసుకొనే అవకాశం లేకపోలేదని పేర్కొన్నారు.

పోలింగ్ రోజు రెండు క్యూలే: సీపీ కొత్తకోట

సాక్షి, సిటీబ్యూరో: లోక్‌సభ ఎన్నికలు, కంటోన్మెంట్ ఉప ఎన్నిక పోలింగ్ సోమవారం జరగనున్న నేపథ్యంలో ఆ రోజు పోలింగ్ కేంద్రాల వద్ద కేవలం రెండు క్యూలకు మాత్రమే అనుమతి ఉందని నగర కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన గురువారం కీలక ప్రకటనలు జారీ చేశారు. పురుషులకు ఒకటి, మహిళలకు ఒకటి చొప్పున క్యూలు ఉంటాయని, వీటిని మించి మరొకటి ఏర్పాటు చేయకూడదని స్పష్టం చేశారు. ఆదివారం సాయంత్రం 6 నుంచి మంగళవారం ఉదయం 6 గంటల వరకు నగరంలో మద్యం విక్రయాలను నిషేధించారు. పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో 144వ సెక్షన్ అమలులో ఉంటుందని, దీని ప్రకారం ఆ ప్రాంతంలో నలుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడటం నిషేధమని కొత్వాల్ స్పష్టం చేశారు.

సాక్షి
రంగారెడ్డి

శుక్రవారం, 10, మే, 2024





బీజేపీకి గుణపాఠం తప్పదు

బీజేపీకి ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ సంఘం రాష్ట్ర కో–ఆర్డినేటర్ రఘునాయక్ అన్నారు. 2లో▸



మృత్యు కుహరంగా మారి!

ఈత సరదా ప్రాణాలను కబళిస్తోంది. లోతు అంచనా వేయలేక క్వారీలో పడి అమాయకులు బలై పోతున్నారు. 2లో▸



సభలో మాట్లాడుతున్న రాహుల్ గాంధీ, చిత్రంలో చేవెళ్ల, మల్కాజిగిరి, భువనగిరి అభ్యర్థులు రంజిత్ రెడ్డి, సునీతా మహేందర్ రెడ్డి, చామల కిరణ్‌కుమార్ తదితరులు



ఖాళీగా దర్శనమిచ్చిన కుర్చీలు

సరూర్‌నగర్‌లో గురువారం రాత్రి నిర్వహించిన కాంగ్రెస్ జన జాతర సభకు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరై మాట్లాడారు. సభలో సీఎం రేవంత్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, చేవెళ్ల, మల్కాజిగిరి, భువనగిరి లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు రంజిత్ రెడ్డి, సునీతా మహేందర్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్, ఇతర నేతలు పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

నేడు షాద్‌నగర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి రాక



హెలిపాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ ప్రతాప్‌లింగం, నాయకులు

షాద్‌నగర్: లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం షాద్‌నగర్‌కు విచ్చేస్తున్నట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. సాయంత్రం 5గంటలకు రోడ్‌షో, పట్టణ చౌరస్తాలో కార్నర్ మీటింగ్‌లో పాల్గొంటారని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

హెలిపాడ్ స్థల పరిశీలన

సీఎం రేవంత్‌రెడ్డి తాండూరులో శుక్రవారం సాయంత్రం 4గంటలకు నిర్వహించే జన జాతర సభను ముగించుకొని అక్కడి నుంచి షాద్‌నగర్‌కు హెలికాప్టర్ ద్వారా చేరుకోనున్నారు. ఈ మేరకు హెలిపాడ్ కోసం పట్టణ శివారులోని రీగల్ ఫంక్షన్ హాల్ పక్కన ఉన్న స్థలాన్ని గురువారం పట్టణ సీఐ ప్రతాప్‌లింగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. హెలికాప్టర్ దిగిన తర్వాత సీఎం నేరుగా కారులో పట్టణంలో నిర్వహించే రోడ్‌షోలో పాల్గొంటారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి



చేరికల సందర్భంగా మాట్లాడుతున్న రంజిత్‌రెడ్డి

మొయినాబాద్‌రూరల్: దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్కెపల్లి సమీపంలోని రంజిత్‌రెడ్డి ఫామ్‌హౌస్‌లో గురువారం కల్లుగీత వృత్తిదారుల గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్ల శ్రీశైలంగౌడ్ బీఆర్ఎస్‌ను వీడి జిల్లా సభ్యులు 200 మందితో కలిసి రంజిత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్, బీజేపీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల విషయంలో చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. మరోసారి తనను గెలిపిస్తే చేవెళ్ల ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు షాబాద్ దర్శన్, పార్టీ మండల అధ్యక్షుడు మాణయ్య, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దు

పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి ఎంకే రాథోడ్



పోల్కంపల్లిలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న పౌరసరఫరాల శాఖ అధికారి ఎంకే రాథోడ్

ఇబ్రహీంపట్నం రూరల్: రైతులు పండించిన ధాన్యం దళారులకు అమ్మి మోసపోవొద్దని, కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి ఎంకే రాథోడ్ అన్నారు. మండలంలోని పోల్కంపల్లి, దండుమైలారంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా పౌరసరఫరాల శాఖ ధాన్యం సేకరిస్తోందని తెలిపారు. రైతులకు మద్దతు ధర కల్పించడం జరుగుతోందన్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 627 మంది రైతుల నుంచి 15 కేంద్రాల ద్వారా 3,322.040 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. రైతులు ఎలాంటి ఇబ్బంది పడకుండా చర్యలు చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో డీఎంఓ విజయలక్ష్మి, విజిలెన్స్ అధికారి హైదర్ అలా, సాంకేతిక సహాయకుడు జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

గీత దాటితే వాతే..

- లోక్‌సభ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు
- ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాల్సిందే..
- ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవు
- 48 గంటల ముందే బల్క్ ఎస్ఎంఎస్‌లు బంద్
- 'సాక్షి'తో చేవెళ్ల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక



సాక్షి, రంగారెడ్డిజిల్లా: 'లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు గడువు దగ్గర పడుతోంది. శనివారం సాయంత్రం ఆరు గంటలకు ప్రచారం ముగియనుంది. పోలింగ్‌కు 48 గంటల ముందు రాజకీయ అంశాలకు సంబంధించిన బల్క్ ఎస్ఎంఎస్‌లు పంపడం నిషేధం. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది' అని చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం ఆయన 'సాక్షి'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

ఇప్పటికే శిక్షణ ఇచ్చాం..

చేవెళ్ల లోక్‌సభ స్థానంలో మొత్తం 29,38,370 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 15,04,260 మంది పురుషులు, 14,33,830 మంది మహిళలు, 280 మంది థర్డ్ జెండర్లు ఉన్నారు. మొత్తం 43 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఏడు నియోజక వర్గాల పరిధిలో ఇప్పటికే 2,877 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశాం. ఎన్నికల విధుల కోసం 23 వేల మంది సిబ్బందికి ఇప్పటికే శిక్షణ ఇచ్చాం. 10,791 బ్యాలెట్ యూనిట్లు, 3,594 కంట్రోల్ యూనిట్లు, 4,025 వీవీ ప్యాట్ యంత్రాలు సిద్ధం చేశాం.

తనిఖీలు ముమ్మరం

ఓటర్లను ప్రభావితం చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాం. జిల్లా సరిహద్దుల్లోనే కాకుండా ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, తనిఖీలు నిర్వహిస్తున్నాం. ఎన్నికల తనిఖీల్లో భాగంగా ఈ నెల 6వ తేదీ వరకు రూ.41.81 కోట్లకుపైగా విలువ చేసే నగదు, మద్యం, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నాం.

సైలెన్స్ పీరియడ్‌లో అన్నీ బంద్

శనివారం సాయంత్రం ఆరు గంటల నుంచి సోమవారం సాయంత్రం 6 గంటల వరకు సైలెన్స్ పీరియడ్‌గా పిలుస్తారు. ఈ సమయంలో ర్యాలీలు, ఇంటింటి ప్రచారం, బల్క్ ఎస్ఎంఎస్‌లు పంపడం నిషేధం. నిబంధనలు ఉల్లంఘించిన వారి విషయంలో కఠినంగా వ్యవహరిస్తాం. ఈ సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. మద్యం షాపులు కూడా బంద్ చేయాల్సిందే.

హోటళ్లు, లాడ్జీలు ఖాళీ చేయాలి

పోలింగ్ సమయంలో జిల్లాయేతర వ్యక్తులు ఎవరూ కూడా జిల్లాలో ఉండకూడదు. ఒకవేళ ఉన్నట్లు తేలితే చర్యలు తప్పవు. ఎఫ్ఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, ఎంపీసీసీ, పోలీసు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి. కళ్యాణ మండపాలు, హోటళ్లు, లాడ్జింగ్‌లు, తనిఖీ చేయాలి.

ఆ ప్రకటనలకు అనుమతి తప్పనిసరి

12,13 తేదీల్లో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ అనుమతి లేకుండా ప్రచార ప్రకటనలు ప్రచురించకూడదు.

నేడు డయల్ యువర్ డీఎం

షాద్‌నగర్‌రూరల్: ఆర్టీసీ ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ ఉష గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ప్రయాణికులు తమ సమస్యలను 99592 26287 నంబర్ ద్వారా విన్నవించి పరిష్కరించుకోవాలని సూచించారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

టార్గెట్ 'త్రీ'

ఒక సిట్టింగ్.. చేజారిన మరో రెండు స్థానాలు

- మెజార్టీ భారం ఇన్‌చార్జిలపైనే.. పనితీరుతోనే గుర్తింపు
- జాతీయ నేతల ప్రచారంతో జోష్.. మరోవైపు ఘర్ వాపసీ
- గ్రేటర్‌లో పరువు కోసం అధికార కాంగ్రెస్ పాట్లు

సాక్షి, సిటీబ్యూరో: గ్రేటర్ పరిధిలోని లోక్‌సభ స్థానాలు అధికార కాంగ్రెస్ పార్టీకి కీలకంగా మారాయి. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం చేజిక్కినప్పటికీ.. మహానగర పరిధిలోని సెగ్మెంట్లలో కనీస ప్రాధాన్యం దక్కకపోవడంతో.. పోయిన పరువును ఈ ఎన్నికలతోనైనా నిలబెట్టుకునేందుకు కాంగ్రెస్ విశ్వ ప్రయత్నం చేస్తోంది. ఒక సిట్టింగ్ స్థానంతో పాటు గతంలో చేజారిన రెండు లోక్‌సభ స్థానాలను ప్రతిష్టాత్మంగా తీసుకుంది. సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల లోక్‌సభ టికెట్ల కోసం తీవ్ర పోటీ ఉన్నప్పటికీ గెలుపు గుర్రాల పేరుతో పార్టీలో కొత్త వారిని చేర్చుకొని బరిలో దింపింది. మల్కాజిగిరిలో పట్నం సునీతా రెడ్డి, చేవెళ్లలో సిట్టింగ్ రంజిత్ రెడ్డి, సికింద్రాబాద్‌లో ఎమ్మెల్యే దానం నాగేందర్‌లను పోటీలో దింపినా.. ప్రత్యర్థుల నుంచి గట్టి పోటీ తప్పడం లేదు. అయినప్పటికీ.. వారి ఎత్తులకు పైఎత్తులతో విజయ బావుటా ఎగరవేసేందుకు కాంగ్రెస్ శక్తులూ ఒడ్డుతోంది. సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసేందుకు గతంలో పార్టీ వీడిన వారి ఘర్‌వాపసీ కోసం వ్యూహాత్మంగా ముందుకు సాగుతోంది. ఇప్పటికే పలువురిని పార్టీలో చేర్చుకోవడంతో పాటు అంతర్గత అసమ్మతి లేకుండా జాగ్రత్త పడుతూ ప్రచారంలో దూకుడు ప్రదర్శిస్తోంది.

మూడింటిలోనూ గట్టి పోటీయే..

మహా నగర పరిధిలోని సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్‌కు గట్టి పోటీ తప్పడం లేదు. మల్కాజిగిరి, చేవెళ్ల స్థానాల్లో బీజేపీ, సికింద్రాబాద్‌లో బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు గట్టి పోటీ ఇస్తున్నారు. మల్కాజిగిరి సిట్టింగ్ స్థానమైనప్పటికీ.. బీజేపీ అభ్యర్థిగా ఈటల రాజేంద్రర్ బరిలో దిగడంతో నువ్వా? నేనా? అనేవిధంగా పోరు తప్పడం లేదు. చేవెళ్ల లోక్‌స్థానంలో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి బలమైన ప్రత్యర్థిగా మారారు. కాంగ్రెస్ అభ్యర్థి సిట్టింగ్ ఎంపీ అయినప్పటికి పార్టీ మారడం, బీజేపీ అభ్యర్థిపై సానుభూతి దెబ్బతీసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక సికింద్రాబాద్‌లో దానం నాగేందర్‌కు బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థుల నుంచి తీవ్ర పోటీ ఎదురవుతోంది. బీజేపీ నుంచి సిట్టింగ్ ఎంపీ కిషన్‌రెడ్డితో పాటు, బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు కూడా గట్టి పోటీదారులుగా తయారయ్యాయి. మూడు నియోజకవర్గాల పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో కనీస ప్రాతినిధ్యం లేకపోవడం కాంగ్రెస్‌కు ప్రతికూల అంశంగా తయారైంది.

సీఎం ప్రత్యేక దృష్టి

సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు లోక్ సభస్థానాలను సీరియస్‌గా తీసుకున్నారు. పార్టీ అధిష్టానం నియోజక వర్గాల వారీగా సమన్వయకర్తలు, అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఇన్‌చార్జిలను నియమించి రంగంలోకి దింపింది. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి మూడింటి గెలుపును తన భుజస్కంధాలపై వేసుకొని పర్యవేక్షణ చేస్తున్నారు. ఎన్నికల్లో వచ్చిన మెజార్టీని బట్టే నేతల పనితీరును గుర్తిస్తామని, నామినేటెడ్ పోస్టులు, వివిధ పనుల్లో ప్రాధాన్యం ఉంటుందని మెలిక పెట్టారు. మరోవైపు అసెంబ్లీలవారీగా రోడ్‌షో, కార్నర్ మీటింగ్‌లు, పార్టీ జాతీయ నేతల ప్రచారాలతో పార్టీ శ్రేణులో జోష్ నింపే ప్రయత్నం కొనసాగిస్తున్నారు. మూడింటిలో సైతం గట్టి పోటీ ఎదురవుతుండటంతో కాంగ్రెస్ టార్గెట్ త్రీ వ్యూహం ఫలిస్తుందా? లేక పాత పరిస్థితి పునరావృతమవుతుందా? అనే చర్చ సాగుతోంది.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

మోదీ అంటే ప్రజలకు నమ్మకం

బీజేపీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

చేవెళ్ల: దేశంలో ప్రస్తుతం ప్రజలకు మోదీ అంటే ఒక నమ్మకమని, కాంగ్రెస్ పార్టీ అంటే మోసం చేస్తోందనే భావన ఏర్పాడిందని బీజేపీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద గురువారం ఆయన రాజస్థాన్ ఎంపీ నారాయణరావు పంచార్య, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నంతో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ కూటమి అధికారంలోకి రావడం అసాధ్యమన్నారు. ఆ కూటమిలో ప్రధాని అభ్యర్థి ఎవరనే విషయం కూడా తెలియకుండా ఉందన్నారు. ఓడిపోతామనే భయంతోనే బీజేపీపై విష ప్రచారం మొదలు పెట్టారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్న మాటలను ప్రజలు నమ్మరని అన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో మోసం చేశారని ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తేనే ప్రజలకు, దేశానికి మంచి జరుగుతుందన్నారు. అనంతరం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నర్సింహా, మధుసూదన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, పాండురంగారెడ్డి, రమణారెడ్డి, అనంత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శర్వలింగం, పరమేశ్వర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మోసంతో అధికారంలోకి వచ్చారు

మహబూబ్‌నగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి

కొందుర్గు: అక్షింతలు ఇచ్చి.. గుడిని చూపించి మోసం చేస్తూ బీజేపీ ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తోందని మహబూబ్‌నగర్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రాల్లో కార్నర్ మీటింగ్‌ల్లో మాట్లాడారు. నల్లధనం వెలికితీసి అందరి ఖాతాల్లో రూ.15 లక్షలు జమచేస్తామని బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు. కల్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్ష రూపాయలతోపాటు తులం బంగారం ఇస్తామని, మహిళలకు రూ.2,500, ఆసరా పింఛన్ రూ.4 వేలకు పెంచుతామని ప్రజలను నమ్మించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఇంతవరకు పేదలకు ఏ పథకాలూ అందడం లేదని ధ్వజమెత్తారు. దేశంలోనే ఎక్కడా లేని పథకాలు అందించి అందరి మన్ననలు అందుకున్న బీఆర్ఎస్‌కు ఓటువేసి గెలిపించాలని కోరారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, షాద్‌నగర్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి బాల్‌రాజ్, జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, ఇతర నాయకులు ఉన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

కేశంపేట: బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగుపెట్టిందని మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంతో పాటు కొత్తపేటలో కార్నర్ మీటింగ్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2014 కంటే ముందు గ్రామాల్లో రైతులు, మహిళల పరిస్థితి దారుణంగా ఉండేదని పేర్కొన్నారు. పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాలను ఆదుకున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్‌యాదవ్, ఎంపీపీ రవీందర్ యాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మన్నె శ్రీనివాస్‌రెడ్డి

సుడిగాలిలా చుట్టేస్తూ..



సాక్షి, సిటీబ్యూరో: లోక్‌సభ ఎన్నికల ప్రచారం కీలక దశకు చేరుకుంది. ప్రధాన పార్టీల అగ్ర నేతలు సుడిగాలి పర్యటనలతో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పోటాపోటీగా నిర్వహిస్తోన్న ఎన్నికల ప్రచారం మరో రెండు రోజుల్లో ముగియనుంది. ఈసారి ఎన్నికల ప్రచారం కోసం హెలికాప్టర్ల వినియోగం కూడా బాగా పెరిగింది. వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఒకేరోజు నాలుగైదు చోట్ల సభలు, రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లు తదితర కార్యక్రమాల్లో పాల్గొనేందుకు హెలికాప్టర్లను విస్తృతంగా వినియోగిస్తున్నారు.

అగ్రనేతలు.. ముఖ్యమంత్రులు..

బీజేపీ ప్రచారంలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, అధ్యక్షుడు జేపీ నడ్డా, వివిధ రాష్ట్రాలకు చెందిన ఆ పార్టీ ముఖ్యమంత్రులు ఉధృతంగా ప్రచారం కొనసాగిస్తున్నారు. దీంతో సకాలంలో చేరుకొనేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఎస్– 76, డూపిన్ వంటి హెలికాప్టర్లను వినియోగిస్తుండగా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తదితరులు అగస్టా లాండ్ హెలికాప్టర్లను విరివిగా వినియోగిస్తున్నారు. మరోవైపు దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలు తమ ప్రచారానికి వీటిని ఎక్కువగా వినియోగిస్తుండడంతో అనూహ్యంగా డిమాండ్ పెరిగింది. దీంతో ఏవియేషన్ కంపెనీలు గతంలో కంటే చార్జీలను రెట్టింపు చేశాయి. ఎన్నికల ప్రచారం కోసం తెలంగాణలో ప్రధాన పార్టీలు 7 హెలికాప్టర్లను వినియోగిస్తున్నాయి.

భారీగా పెరిగిన చార్జీలు..

ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం చక్కర్లు కొడుతున్న హెలికాప్టర్లకు రెండు ఇంజిన్‌లు ఉన్నాయి. కొన్నింటిలో ఆరుగురు కూర్చొని ప్రయాణం చేసే సదుపాయం ఉండగా, మరికొన్నింటిలో 8 మంది ప్రయాణం చేసే అవకాశం ఉంది. దీంతో సీటింగ్ కెపాసిటీకి అనుగుణంగానే ఏవియేషన్ కంపెనీలు చార్జీలను విధిస్తున్నాయి. గంటకు రూ.6 లక్షల నుంచి రూ.6.5 లక్షల చొప్పున వసూలు చేస్తున్నాయి. 8 సీట్ల హెలికాప్టర్లకు మాత్రం గంటకు రూ.7 లక్షలకు పైగానే చార్జీలు విధిస్తున్నాయి. ప్రస్తుతం ఒక్కో పార్టీ రోజుకు కనీసం 4 గంటల చొప్పున హెలికాప్టర్లను వినియోగిస్తున్నట్లు అంచనా. దీంతో ఎన్నికల ప్రచారం కోసం వెచ్చిస్తున్న ఖర్చుల్లో హెలికాప్టర్ల కోసమే రోజుకు సుమారు రూ.25 లక్షలకు పైగా ఖర్చు చేస్తున్నట్లు సమాచారం. 'గత లోక్‌సభ ఎన్నికల సమయంలో గంటకు రూ.3 లక్షల నుంచి రూ.3.5 లక్షల చొప్పున చార్జీలు ఉండేవి. కానీ హెలికాప్టర్లకు డిమాండ్ పెరగడంతో ఏవియేషన్ కంపెనీలు సైతం చార్జీలను పెంచాయి' అని నగరానికి చెందిన పైలెట్ ఒకరు తెలిపారు. ప్రస్తుతం అగస్టా వెస్ట్‌లాండ్–139, 169 (లాంగర్), అగస్టా 109 (లైట్ వెయిట్), బెల్ 429 (గ్లోబల్ రేంజర్), సికోర్‌స్కై (ఎస్)–76, డూపిన్ తదితర హెలికాప్టర్లు వినియోగంలో ఉన్నాయి. ముంబై, బెంగళూరు, ఢిల్లీకి చెందిన ఏవియేషన్ కంపెనీలు హెలికాప్టర్లను అందజేస్తున్నాయి.

మరో రెండు రోజులే..

ఎన్నికల ప్రచారానికి మరో 48 గంటలే మిగిలింది. శనివారం సాయంత్రం వరకు గడువు ఉంది. ఆదివారం నుంచి మైకులు మూగబోనున్నాయి. ఆ మరుసటి రోజు సోమవారం బ్యాలెట్ బాక్స్‌లో ఓటర్లు తన తీర్పును నమోదు చేయనున్నారు. ఈ క్రమంలో మిగిలిన రెండు రోజుల పాటు ప్రచారాన్ని తుది దశకు తీసుకెళ్లేందుకు పార్టీలు పోటీ పడుతున్నాయి. వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు, నాయకులు మరిన్ని ఎక్కువ ప్రాంతాల్లో పర్యటించేందుకు పరుగులు తీస్తున్నారు. దీంతో ఈ రెండు రోజుల పాటు హెలికాప్టర్ల వినియోగం కూడా బాగా పెరిగే అవకాశం ఉన్నట్లు కాంగ్రెస్ నాయకుడు ఒకరు వెల్లడించారు. తక్కువ సమయంలో ఎక్కువ ప్రాంతాలకు చేరుకునేందుకు వీటి వినియోగం తప్పనిసరిగా మారింది. దీంతో అదనపు హెలికాప్టర్లను కూడా ఏర్పాటు చేసుకొనే అవకాశం లేకపోలేదని పేర్కొన్నారు.

పోలింగ్ రోజు రెండు క్యూలే: సీపీ కొత్తకోట

సాక్షి, సిటీబ్యూరో: లోక్‌సభ ఎన్నికలు, కంటోన్మెంట్ ఉప ఎన్నిక పోలింగ్ సోమవారం జరగనున్న నేపథ్యంలో ఆ రోజు పోలింగ్ కేంద్రాల వద్ద కేవలం రెండు క్యూలకు మాత్రమే అనుమతి ఉందని నగర కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన గురువారం కీలక ప్రకటనలు జారీ చేశారు. పురుషులకు ఒకటి, మహిళలకు ఒకటి చొప్పున క్యూలు ఉంటాయని, వీటిని మించి మరొకటి ఏర్పాటు చేయకూడదని స్పష్టం చేశారు. ఆదివారం సాయంత్రం 6 నుంచి మంగళవారం ఉదయం 6 గంటల వరకు నగరంలో మద్యం విక్రయాలను నిషేధించారు. పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో 144వ సెక్షన్ అమలులో ఉంటుందని, దీని ప్రకారం ఆ ప్రాంతంలో నలుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడటం నిషేధమని కొత్వాల్ స్పష్టం చేశారు.



కవాతు చేస్తున్న పోలీసు బలగాలు

ఓటు హక్కును వినియోగించుకోవాలి

తలకొండపల్లి: ఓటు అనేది వజ్రాయుధం వంటిదని, ప్రతి ఒక్కరూ తమ ఓటును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పోలీసులు పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని గురువారం మండల కేంద్రంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ, ఓటు విలువ గురించి ప్రజలకు చెప్పారు. 18 సంవత్సరాలు నిండిన వారందరూ నిజాయితీగా, నిష్పక్షపాతంగా ఓటు హక్కును ఉపయోగించుకోవాలన్నారు. ప్రశాంత ఎన్నికలకు సహకరించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పోలీసు దళాలు పాల్గొన్నాయి.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

- కాంగ్రెస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి
- తలకొండపల్లిలో ఎమ్మెల్యే కసిరెడ్డితో కలిసి రోడ్డు షో

తలకొండపల్లి: ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి.. ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ప్రజలను కోరారు. కాంగ్రెస్‌తోనే సుస్థిర పరిపాలన అందుతుందన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు, చంద్రధన, పడకల్ గ్రామాల్లో రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు రవి మాట్లాడుతూ.. తనను ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకువస్తానన్నారు. దీంతో నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. అంతేగాకా పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి సాగునీరు అందించడానికి కృషి చేస్తానన్నారు. ఆగష్టు 15 లోగా రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసి రైతాంగానికి మేలు చేస్తామన్నారు. అర్హులైన వారందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, బాలాజీసింగ్ మాట్లాడుతూ.. కుల, మతాలకు అతీతంగా మల్లు రవికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్, పీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భగవాన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కేశవరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కాసు శ్రీనివాసు రెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు నర్సింహ, ఎంపీటీసీలు సుధాకర్ రెడ్డి, రమేష్, రఘువర్దన్‌రెడ్డి, రేణురెడ్డి, రాఘవేందర్, మాజీ ఎంపీటీసీలు రాములు, వెంకటయ్య, చిత్తరంజన్, మాజీ సర్పంచ్ రమేష్‌యాదవ్, వెంకటేష్, రాజశేఖర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రచారరథంపై మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి తదితరులు

క్వారీ.. మృత్యు కుహరంగా మారి!

ఈత సరదా ప్రాణాలను కబళిస్తోంది. లోతు అంచనా వేయలేక క్వారీలో పడి అమాయకులు బలై పోతున్నారు. దీంతో 'బోరబండ' అంటేనే స్థానికులు హడలిపోతున్నారు. ఎంతో మంది తల్లులకు పుత్రశోకాన్ని మిగిల్చిన ఈ క్వారీపై 'సాక్షి' ప్రత్యేక కథనం.

- బోరబండలో పడి 20 మందికి పైగా మృతి
- వేసవిలో ఎక్కువగా ప్రమాదాలు
- పట్టించుకోని అధికార యంత్రాంగం
- కంచె ఏర్పాటు చేయాలంటున్న స్థానికులు



కొంగరకలాన్‌లోని బోరబండ క్వారీ

ఇబ్రహీంపట్నం రూరల్: బోరబండ క్వారీ అంటేనే స్థానికంగా తెలియని వారు ఉండరు. ఆదిబట్ల మున్సిపాలిటీలోని కొంగరకలాన్ కొత్త కలెక్టరేట్ వెనకాల ఈ క్వారీ ఉంది. 2006 ఔటర్‌రింగ్‌రోడ్డు నిర్మాణం చేసేటప్పుడు ఇక్కడి నుంచే మట్టిని తరలించారు. ఈ మేరకు 50 అడుగులకు పైగా పెద్ద గోయ్యిని తీశారు. అందులో ఎప్పుడూ పుష్కలంగా నీళ్లు ఉంటాయి. దీంతో ఆ పరిసరాలు చూపరులను ఆకట్టుకుంటుంది. ఇందులో సరదాగా చిన్నారులు, యువత ఈత కొడుతుంటారు. చుట్టూ పక్కల ప్రాంతాల నుంచే కాకుండా నగరవాసులు సైతం ఈతకు కోసం వస్తుంటారు.

అనేక ఘటనలు

2006 నుంచి నేటి వరకు బోరబండ క్వారీలో పడి 20 మందికి పైగా యువకులు మృతి చెందారు. ఇటీవల వారం రోజుల క్రితం ఉప్పుగూడ ప్రాంతానికి చెందిన ఓ విద్యార్థి నీటిలో పడి మరణించారు. ఇలా నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన యువకులు మత్యువాత పడ్డారు. నిత్యం ఇలాంటి సంఘటనలు ఇక్కడ జరుగుతునే ఉన్నాయి. అయినా కనీసం అధికారులు జాగ్రత్త చర్యలు చేపట్టలేకపోతున్నాయి. గతంలో జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ బోరబండ క్వారీ చుట్టూ కంచెను వేయాలని అధికారులకు ఆదేశించారు. నేటికీ అది కార్యరూపం దాల్చలేదు.

క్వారీలో పడితే అంతే..

క్వారీలో పడితే ప్రాణాలు గోవిందా అన్నట్లుగా ఉంది. క్వారీలో నీరు స్వచ్ఛంగా ఉంటాయి. అందులో రాళ్లు మాత్రం చాకుల కంటే పదునుగా ఉంటాయి. అందులో పడితే రెండు మూడు రోజుల వరకు మృతదేహాలు లభించడం లేదు. రాళ్లకు చిక్కుకొని పైకి తేలడం లేదు. దీంతో రెస్క్యూ సిబ్బందికి సైతం పని తప్పడం లేదు. అధికారులు చొరవ తీసుకొని క్వారీ చుట్టూ ప్రహరీగోడ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

రక్షణ చర్యలు చేపడతాం



బోరబండలో ఈత సరదా కోసం ఇతర ప్రాంతాల నుంచి వస్తున్నారు. మద్యం తాగి రావడంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇలాంటి ఘటనలు కాకుండా రక్షణ చర్యలు చేపడతాం. గతంలో పెట్రోలింగ్ నిర్వహించాం. పోలీస్ పహారా ఉంచుతాం.

– రాఘవేందర్‌రెడ్డి, సీఐ, ఆదిబట్ల

కంచె నిర్మించాలి



బోరబండలో చాలా మంది ఈత కోసం వస్తున్నారు. ఈత రాని వారు లోతు తక్కువగా ఉందని లోపలకి దిగుతున్నారు. ప్రమాదాలకు గురై మరణిస్తున్నారు. అధికారులు చొరవ తీసుకొని కంచెను ఏర్పాటు చేయాలి.

– లింగాళ్ల మహేందర్, కొంగరకలాన్

భారతి సిమెంట్‌కు 'ఫైవ్' స్టార్ గ్రేడ్

బడంగ్‌పేట్: సిమెంట్ వ్యాపారంలో తిరుగులేని సంస్థగా ఎదుగుతున్న భారతి సిమెంట్ అల్ట్రా ఫస్ట్ పేరుతో ఫాస్ట్ సెట్టింగ్ సిమెంట్ ఫైవ్‌స్టార్ గ్రేడ్‌ను తెలంగాణలో విడుదల చేసిందని ఆ సంస్థ టెక్నికల్ ఇంజనీర్ సాత్విక్‌రెడ్డి తెలిపారు. గురువారం బాలాపూర్‌లోని వేంకటేశ్వర స్టీల్ అండ్ సిమెంట్ డీలర్ దుకాణంలో తాపి మేస్త్రీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మార్కెట్‌లో లభించే ఇతర సిమెంట్లతో పోలిస్తే భారతి అల్ట్రాఫస్ట్‌తో నిర్మాణ ప్రక్రియ చాలా వేగవంతంగా పూర్తవుతుందని తెలిపారు. స్లాబులు, పిల్లర్లు, బ్రిడ్జిలు రహదారుల నిర్మాణాలకు ఈ సిమెంటే సరైన ఎంపిక అని పేర్కొన్నారు. ఈ సమావేశానికి 40 మందికి పైగా తాపీ మేస్త్రీలు హాజరయ్యారు. వారికి సంస్థ నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు.



బాలాపూర్‌లో మేస్త్రీలకు బహుమతులు ఇస్తున్న భారతి సిమెంట్ నిర్వాహకులు

గాలివానకు నేలరాలిన మామిడి

కొందుర్గు: కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండలాల్లోని చిన్నఎల్కిచర్ల, శ్రీరంగాపూర్, పర్వతాపూర్, ఆగిర్యాల, రావిర్యాల, గాలిగూడ తదితర గ్రామాల్లో బుధవారం రాత్రి కురిసిన గాలివానకు మామిడికాయలు నేలరాలాయి. చాలాచోట్ల వరి పంట నేలకొరిగింది. టమాట పంట పూర్తిగా దెబ్బతింది. పంట చేతికందే సమయంలో కురిసిన అకాల వర్షాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని అన్నదాతలు బోరున విలపిస్తున్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి బాధిత రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.



చిన్నఎల్కిచర్లలో మామిడి కాయలను చూపుతున్న రైతు కృష్ణయ్యగౌడ్

ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా సత్యనారాయణ



షాబాద్: ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా చాగంటి సత్యనారాయణను నియమించారు. ఈ మేరకు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గురువారం చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని సత్యనారాయణ కలిశారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చి అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ, పటిష్ట భద్రత బీజేపీతోనే సాధ్యమన్నారు. జిల్లా కార్యవర్గంలో అవకాశం కల్పించిన పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

కార్యదర్శిగా నాగార్జున బాబు



బడంగ్‌పేట్: కార్పొరేషన్‌లోని బాలాపూర్‌కు చెందిన గుండె నాగార్జున బాబును రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ నుంచి నియామక పత్రం గురువారం అందుకున్నారు. తనపై నమ్మకం ఉంచి రెండోసారి ఎస్సీ మోర్చా కార్యదర్శిగా నియామకం చేసిన జ్ఞానేశ్వర్‌తో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఫిల్లింగ్ స్టేషన్ల ఆకస్మిక తనిఖీ

సాక్షి,సిటీబ్యూరో: జలమండలి ఫిల్లింగ్ స్టేషన్లను సంస్థ ఎండీ సుదర్శన్ రెడ్డి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఎల్లారెడ్డి గూడ, వెంగళ్ రావు నగర్, ఎస్.ఆర్.నగర్, వెంకటగిరి, తట్టిఖాన ఫిల్లింగ్ స్టేషన్లను ఆకస్మికంగా సందర్శించిన ఆయన రికార్డులు, ట్యాంకర్ డెలివరీకి సంబంధించిన ఇన్ అండ్ ఔట్ లాగ్ బుక్స్ పరిశీలించారు. లాగ్ బుక్స్ సక్రమంగా నిర్వహించాలని.. అందులో డెలివరీ టైమింగ్స్ తప్పని సరిగా నమోదు చేయాలన్నారు. పెండెన్సీ క్లియర్ చేసేందుకు తగినంత సిబ్బందిని సమకూర్చుకోవాలని సూచించారు. డిమాండ్‌ను బట్టి.. డెలివరీ టైమింగ్స్‌ను కూడా పెంచుకోవాలన్నారు. ఫిల్లింగ్ స్టేషన్లలోని సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు.

రంజిత్‌రెడ్డి కుట్రలను తిప్పికొట్టాలి

బీజేపీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి విశేశ్వర్‌రెడ్డి

తుక్కుగూడ: బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రంజిత్‌రెడ్డి అవినీతి పరుడని బీజేపీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశేశ్వర్ రెడ్డి ఆరోపించారు. గురువారం మంఖాల్, సర్దార్‌నగర్, రావిర్యాల గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంజిత్‌రెడ్డి ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. డబ్బు, మద్యాన్ని వెదజల్లి ఓటర్లు తమ వైపు తిప్పుకోవాలని కుట్ర చేస్తున్నారన్నారు. తనపై గెలిచే సత్తా రంజిత్‌రెడ్డికి లేదన్నారు. తనపై ఎంత మంది డమ్మీ అభ్యర్థుల నిలబడినా గెలుపు తనదే అన్నారు. తెలంగాణలో 12 స్థానాల్లో తమ పార్టీ అభ్యర్థులు విజయ సాధించబోతున్నారన్నారు. దేశంలో 400 స్థానాలు గెలిచి మరోమారు అధికారంలోకి బీజేపీ వస్తుందన్నారు. దేశం కోసం నిత్యం 18 గంటలు పని చేస్తున్న గొప్ప వ్యక్తి మోదీ మాత్రమే అన్నారు. తనకు ఎంపీగా అవకాశం కలిస్తే మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు అందెల శ్రీరాములు యాదవ్, పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్, మున్సిపల్ చైర్మన్ మధుమోహన్, నాయకులు దేవేందర్‌రెడ్డి, మదన్ మోహన్‌గుప్తా, శివకుమార్, రాజు, యాదగిరిరెడ్డి, శివయ్య, విలాస్, కృష్ణగౌడ్, అశోక్, ఆంజనేయులు, స్వామి, మహేందర్, రవి, దేవేందర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కొండా విశేశ్వర్‌రెడ్డి

విధుల్లో అప్రమత్తత ముఖ్యం

హత్య కేసును ఛేదించిన పోలీసులకు డీసీపీ అభినందన

కడ్తాల్: హత్య కేసును ఛేదించిన పోలీసుకు డీసీపీ నారాయణరెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. మండల పరిధిలోని మక్తమాధారం గ్రామ శివారులో గత నెల 29న దుండగులు ఓ వ్యక్తిని దారుణంగా హత్య చేశారు. దర్యాప్తులో భాగంగా స్థానిక సీఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకుని వేగంగా సాంకేతిక ఆధారాలతో పట్టుకుని నిందితులను జైలుకు పంపించారు. కేసులో చాకచక్యంగా వ్యవహరించి త్వరగా ఛేదించినందుకు సీఐ శివప్రసాద్, ఎస్ఐ వరప్రసాద్‌తో పాటు, పోలీస్ సిబ్బందిని శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి, షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి అభినందించారు. ఈ మేరకు గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అవార్డులతో సత్కరించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. పోలీసులు విధుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, పోలీస్‌స్టేషన్‌కు వచ్చే వారితో మర్యాదగా మెలగాలని సూచించారు. శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచనలు అందజేశారు. కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ నారాయణరెడ్డి, ఏసీపీ రంగస్వామి

బీజేపీకి గుణపాఠం తప్పదు

కాంగ్రెస్ ఆదివాసీ సంఘం రాష్ట్ర కో–ఆర్డినేటర్ రఘునాయక్

షాద్‌నగర్: కులాలు, ప్రాంతాలు, మతాల మధ్య చిచ్చుపెడుతున్న బీజేపీకి లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ సంఘం రాష్ట్ర కో–ఆర్డినేటర్ రఘునాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కోట్లాది మంది ప్రజాభిమానాన్ని చూరగొని ముఖ్యమంత్రి అయిన రేవంత్‌రెడ్డిపై పాలమూరు బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరికాదన్నారు. రాబోవు ఎన్నికల్లో ఆమెకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. పాలమూరు అభివృద్ధికి ఆమె ఏం చేశారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రతీసారి డీకే అరుణ అచ్చంపేట ప్రాంతానికి చెందిన రేవంత్‌రెడ్డి అంటూ మాట్లాడుతున్నారని, అసలు అచ్చంపేట చరిత్ర గురించి ఆమె తెలుసుకోవాలని హితవు పలికారు. రజాకార్లను తరిమికొట్టిన నల్లమల ప్రాంతంలో పుట్టిన పులిబిడ్డ రేవంత్‌రెడ్డి అని అన్నారు. పీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్ మాట్లాడుతూ.. సీఎం గురించి మాట్లాడే అర్హత డీకే అరుణకు లేదని విమర్శించారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే పాకిస్తాన్‌కు ఓటు వేసినట్లు అని చెబుతున్న ఎంపీ నవనీత్‌కౌర్ ఓ సారి వాస్తవాలు ఏమిటో తెలుసుకోవాలన్నారు. సమావేశంలో నాయకులు కృష్ణారెడ్డి, అందె మోహన్, ఖాదర్‌గోరి, అజ్మత్, జయప్రకాశ్‌నారాయణ, మనోహర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రఘునాయక్

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

యాచారం: చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన యాచారం ఠాణాలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. కడ్తాల్ మండల పరిధిలోని మైసిగండికి చెందిన ఘన్సీయా(65) నగరంలోని ఉప్పుగూడలో నివాసం ఉంటున్నారు. గత నెల 28న నల్గొండ జిల్లా దేవరకొండలోని బంధువుల ఇంట్లో శుభకార్యం నిమిత్తం ఆయన మోటార్ సైకిల్‌పై దేవరకొండకు వెళ్లారు. మార్గ మధ్యలో సాగర్‌రోడ్డుపై యాచారం మండల కేంద్రం వద్ద మోటార్ సైకిల్ అదుపు తప్పి కిందపడి పోయారు. తీవ్ర గాయాలైన ఘన్సీయాను పోలీసులు 108లో నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడే చికిత్స పొందుతూ ఆయన గురువారం మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శంకర్‌కుమార్ తెలిపారు.

బాలికపై లైంగిక దాడి

తలకొండపల్లి: మండల పరిధికి చెందిన ఓ బాలికపై అత్యాచారం జరిగినట్లు ఎస్ఐ శ్రీకాంత్ గురువారం తెలిపారు. బుధవారం రాత్రి 15 ఏళ్ల బాలిక రోడ్డుపై వెళుతుండగా ఓ అబ్బాయి పడుబడిన బంగ్లాకు తీసుకుపోయి అఘాయిత్యం చేశాడు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

ఆర్డీఓ సాయిరాం, ఏసీపీ కిషన్



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ సాయిరాం తదితరులు

చేవెళ్ల: లోక్‌సభ ఎన్నికలను ప్రశాంతంగా శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని చేవెళ్ల ఆర్డీఓ సాయిరాం, ఏసీపీ బి.కిషన్‌లు అన్నారు. మండలంలోని పలు సమస్యాత్మక కేంద్రాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో జరిగిన పలు సంఘటనల దృష్ట్యా పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వాటిని ప్రత్యేకంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి సమస్యలు, గొడవలు జరగకుండా ఉండేందుకు పోలీస్ బందోబస్త్, పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటు హక్కును వినియోగించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎప్పటికప్పుడూ పోలింగ్ కేంద్రాలను పరివేక్షిస్తామని తెలిపారు. వారి వెంట చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి, తహసీల్దార్ కృష్ణయ్య, సిబ్బంది ఉన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విష్ణువర్ధన్‌రెడ్డి

కొందుర్గు: కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మహదేవ్‌పూర్, బైరంపల్లి, ఉత్తరాసిపల్లి, టేకులపల్లి, ముట్పూర్, రేగడిచిల్కమర్రి తదితర గ్రామాల్లో ఆయన నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. బీజేపీ అభ్యర్థి అరుణమ్మను సీఎం రేవంత్‌రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడటం ప్రజలు గమనిస్తున్నారన్నారు. పీఎం మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. పాలమూరు బీజేపీ అభ్యర్థి డీకే అరుణను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీశైలం, నాయకులు పాల్గొన్నారు.



మహిళలతో మాట్లాడుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి